క్లుప్తంగా

నేడు డయల్ యువర్ 'డిప్యూటీ ఆర్ఎంఓ'

చాంద్రాయణగుట్ట: టీఎస్ ఆర్టీసీ చార్మినార్ డిప్యూటీ ఆర్ఎంఓ పరిధిలోని డిపోలలో ఈనెల 17న సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు డయల్ యువర్ డిప్యూటీ ఆర్ఎంఓ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డిప్యూటీ ఆర్ఎంఓ విజయ భాను ఓ ప్రకటనలో తెలిపారు. డిప్యూటీ ఆర్ఎంఓ (99592 26129), బర్కత్‌పురా డీఎం (9000406069), ఫారూక్‌నగర్ డీఎం (73373 46169), ఫలక్‌నుమా డీఎం (99592 26131), కాచిగూడ డీఎం (99592 26130), ముషీరాబాద్ డీఎం(99592 26418), మెహిదీపట్నం (99592 26133), రాజేంద్రనగర్ డీఎం (99592 26135)లలో ఫోన్ చేసి ప్రయాణికుల సమస్యలు, సలహాలు, సూచనలు తెలియజేసి ఆర్టీసీ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

అభినందన



శంకర్‌యాదవ్‌ను సన్మానిస్తున్న డాక్టర్ లక్ష్మణ్

అఫ్జల్‌గంజ్: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ ఫ్లోర్ లీడర్‌గా ఎన్నికైన బేగం బజార్ కార్పొరేటర్ శంకర్‌యాదవ్‌కు అభినందనలు వెల్లువెత్తాయి. గురువారం ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ శంకర్‌యాదవ్‌ను సన్మానించి అభినందించారు.

వరదా సంగీతకు డాక్టరేట్



అబిడ్స్: ఎంఆర్ సెట్‌లో ఆచార్యురాలుగా పనిచేస్తున్న వరదా సంగీతకు రాజస్థాన్‌లోని జేజేటీ యూనివర్సిటీ వారు కంప్యూటర్ ఇంజినీరింగ్‌లో పీహెచ్‌డీ ప్రదానం చేశారు. డాక్టర్ పెద్ది ప్రసాద్, డాక్టర్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంగీత ఈ రీసెర్చ్ చేశారు. స్కిల్ బేస్డ్ ఎక్స్‌పర్ట్ సెర్చింగ్ అండ్ రెకమండేషన్ విత్ టాప్ కేర్వీ ప్రాసెసింగ్ ఓవర్ అన్‌స్ట్రక్చర్ డేటా అనే అంశంపై పరిశోధన చేశారు. ఆమె పనిచేస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసరావు, ఆచార్యులు డాక్టర్ కేవీ.రజని, సీఎస్.ఎన్.దుర్గ, డాక్టర్ గిరిధర్ ఆమెకు అభినందనలు తెలిపారు.

ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు అధిక ప్రాధాన్యం



పూర్ణచందర్

అబిడ్స్: ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు అధిక ప్రాధాన్యమిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక కృషి చేస్తానని అబిడ్స్ డివిజన్ ఏసీపీ కె.పూర్ణచందర్ పేర్కొన్నారు. కొంతకాలంగా అబిడ్స్ డివిజన్ ఏసీపీగా పనిచేసిన వెంకటరెడ్డి మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీగా బదిలీ కావడంతో పూర్ణచందర్‌ను నూతన ఏసీపీగా ప్రభుత్వం నియమించింది. ఇటీవల పదవీ బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ఏసీపీ పూర్ణచందర్ మాట్లాడుతూ.. స్థానిక ప్రజల సహకారంతో శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తానన్నారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేయాలన్నారు.

పోగొట్టుకున్న బ్యాగ్ అందజేత

సంతోష్‌నగర్: బాధితురాలు పోగొట్టుకున్న బ్యాగ్‌ను సంతోష్‌నగర్ పోలీసులు గురువారం బాధితురాలికి అందజేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. వెంకటేశ్వరకాలనీకి చెందిన రాంబాబు, భార్య జయంతితో కలసి గురువారం ఐ.ఎస్.సదన్‌లోని కల్వకుర్తి బస్‌స్టాప్‌కు ప్యాసింజర్ ఆటోలో వచ్చారు. అనంతరం ఆటోలో జయంతి తన బ్యాగ్‌ను మరిచిపోయింది. దీంతో స్థానికంగా ఆటోను వాకబు చేయగా ఫలితం లేకపోవడంతో సంతోష్‌నగర్ పోలీసులను ఆశ్రయించింది. తన బ్యాగ్‌లో 24 గ్రాముల బంగారం, ఇతర వస్తువులు ఉన్నాయని ఫిర్యాదు చేసింది. సంతోష్‌నగర్ పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించే ఆటో డ్రైవర్‌ను గుర్తించారు. అనంతరం ఆటో డ్రైవర్‌ను విచారించగా తనకేమి తెలియదనడంతో ఆటోలో వెతకగా సీటు వెనుక భాగంలో బ్యాగ్‌లో లభించింది. దీంతో పోలీసులు ఆ బ్యాగ్‌ను బాధిత మహిళకు అందజేశారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు




డబీర్‌పురా: కట్టెలగూడలోని మాస్టర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వార్షికోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శిస్తూ ఆకట్టుకున్నారు. ముఖ్యఅతిథులుగా చార్మినార్ డిప్యూటీ ఈఓ ఐ.నెహ్రూ బాబు, తెలంగాణ స్పోర్ట్స్ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ రూపేశ్ కుమార్‌లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఇమ్మడి శ్రీనివాస్ రావు, ప్రిన్సిపాల్ ఇమ్మడి మాధవి, హెడ్ మాస్టర్స్ హేమలత, కోఆర్డినేటర్ ఆయేషా పర్వీన్, ఇన్‌చార్జి శ్రీదేవి, సుక్య, సునీత తదితరులు పాల్గొన్నారు.

మహా శివరాత్రికి సర్వం సిద్ధం

- ముస్తాబవుతున్న శివాలయాలు
- అన్ని ఏర్పాట్లు చేస్తున్న ఆలయ నిర్వాహకులు

చార్మినార్: 18వ తేదీన నిర్వహించే మహా శివరాత్రి వేడుకలకు శివాలయాలు ముస్తాబవుతున్నాయి. ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. పాతబస్తీలోని భక్తులు శివరాత్రి వేడుకలను అత్యంత నిష్ఠతో నిర్వహించనున్నందున నిర్వాహకులు రెండు రోజుల ముందుగానే శివాలయాలను ముస్తాబు చేశారు. గత రెండేళ్లుగా కరోనా వైరస్ వ్యాప్తితో ఇబ్బందులకు గురైన భక్తులు ఈసారి భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహించడానికి సిద్ధమయ్యారు.



ఉత్సవాలకు ముస్తాబైన మహంకాళేశ్వర ఆలయం



ఆలయంలో కొలువుదీరిన శివలింగం



చార్మినార్‌లోని మహదేవ్ మందిరం

మీరాలంమండి మహంకాళేశ్వర ఆలయంలో..

మీరాలంమండి మహంకాళేశ్వర ఆలయంలో మహా శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 18న ఉదయం 4 గంటల నుంచి గణపతి పూజతో శివరాత్రి పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయని ఆలయ కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య తెలిపారు. పుణ్యవచనం, రుద్ర మండలం అవహనం, రుద్రహోమం, విశేష్ అలంకరణ, మంగళహారతి, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలుంటాయన్నారు. సాయంత్రం 6 గంటలకు బిల్వార్చన, 7 గంటలకు శివపార్వతి కల్యాణోత్సవం, 9 గంటలకు 108 కలశాలతో అష్టోత్తర మహా రుద్రాభిషేకం కార్యక్రమాలతో పాటు అర్ధరాత్రి 12 గంటలకు లింగోద్భవ అభిషేకం, అన్న అభిషేకం, రాత్రి 12.30 గంటలకు మహా హారతి, మంత్ర పుష్పం, ఆశీర్వచనం, తీర్థ ప్రసాదం తదితర పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు.

ముస్తాబైన మహాదేవ్ మందిరం..

చార్మినార్ సమీపంలోని శ్రీ మహాదేవ్ మందిరంలో మహా శివరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహించడానికి మందిరం నిర్వాహకులు ఇప్పటికే అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. ఈసారి నిర్వహించే ఉత్సవాల్లో పలు సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఉత్సవాల నిర్వాహకులు అజయ్‌కుమార్ అగర్వాల్ తెలిపారు. 1857 నాటి ఈ మందిరాన్ని ఇటీవల సరాఫా అండ్ జువెల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధుల సహకారంతో పునఃనిర్మించారు. భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాల నడుమ విశాలంగా ఈ శివ మందిరాన్ని పునఃనిర్మించారు. మందిరంలో గుజరాత్ నుంచి తెప్పించిన స్ఫటిక శివలింగాన్ని ప్రతిష్ఠించారు.

శివ నాగలింగేశ్వర ఆలయం ..



ముస్తాబైన శివ నాగలింగేశ్వర ఆలయం

గౌలిపురా: మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గౌలిపురా డివిజన్ వివేకనందనగర్‌లోని శివ నాగలింగేశ్వర ఆలయాన్ని ముస్తాబు చేశారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నామని నిర్వాహకులు తెలిపారు. మహా శివరాత్రి సందర్భంగా ఆలయంలో అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ముందస్తుగా తగిన చర్యలు తీసుకున్నామని ఆలయ కమిటీ చైర్మన్, టీటీడీ బోర్డు మెంబర్ (ఎల్ఏసీ) మోహన్‌కుమార్ తెలిపారు.

శివరాత్రికి శంకర్‌జీ, హనుమాన్‌జీ ఆలయం ముస్తాబు..

జియాగూడ: కాగజ్‌గూడ శంకర్‌జీ, హనుమాన్‌జీ ఆలయం మహా శివరాత్రి వేడుకలకు ముస్తాబయ్యింది. నేటి నుంచి శంకర్‌జీ హనుమాన్‌జీ ఆలయంలో వేడుకలు ప్రారంభమవుతున్నాయి. మూడు రోజుల పాటు వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. 15 రోజుల నుంచి ఆలయానికి రంగులు, పెయింటింగ్‌లతో ముస్తాబు చేశారు. ఆలయం చుట్టూరా విద్యుత్ దీపాల అలంకరణ, బారికేడ్లు, ప్రత్యేక పుష్పాలంకరణ ఏర్పాట్లు చేశారు.

శ్రీ శివ మహా జాగరణ..

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జాగరణ సేవా సమితి ఆధ్వర్యంలో ఆలయంలో అభిషేకాలు, రుద్రాభిషేకాలు, ప్రత్యేక అలంకరణ, అఖండ హారతి, భ్రమ్మరాంబ మల్లికార్జు కల్యాణం, శ్రీ శివ మహా జాగరణ, అర్ధరాత్రి 12 గంటలకు లింగోద్భవ అభిషేకం తదితర కార్యక్రమాలు ఉంటాయి. అలాగే జాగరణ కార్యక్రమంలో మహాశక్తి యువ మండల్ భాగ్యనగర్ ఆధ్వర్యంలో ఠాకూర్ రవిసింగ్, మనోజ్‌కుమార్ శర్మ, రాజన్‌కుమార్ ద్వారా జాగరణ భజనలు, మౌంటీ నటరాజన్ గ్రూప్ వారిచే వివిధ దేవతల వేషాధారణ, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని జాగరణ సేవా సమితి అధ్యక్షుడు జి.నరేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి మోహన్‌గౌడ్, కన్వీనర్ రాజ్‌కుమార్ ముదిరాజ్ తెలిపారు.



ముస్తాబైన శంకర్‌జీ హనుమాన్‌జీ ఆలయం

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్



లబ్ధిదారులకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

గోల్కొండ: ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ అన్నారు. గురువారం ఆయన టోలిచౌకిలోని తన కార్యాలయంలో పలువురు లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దీర్ఘకాలికంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ప్రభుత్వం శస్త్ర చికిత్సల నిమిత్తం ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. అంతేకాకుండా పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు షాదీముబారక్, కల్యాణలక్ష్మి పథకాలను అమలుచేస్తుందన్నారు.

జోనల్ కమిషనర్‌తో ఎమ్మెల్యే భేటీ..

కార్వాన్ నియోజకవర్గంలో నిధులు మంజూరై కూడా మధ్యలో ఆగిన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించి వాటిని సకాలంలో పూర్తి చేయాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ అన్నారు. గురువారం ఆయన బల్దియా సెంట్రల్ జోన్ జోనల్ కమిషనర్ రవికిరణ్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన కార్వాన్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై చర్చించారు. నాలా విస్తరణ పనులు, రోడ్ల పనులు నెమ్మదిగా సాగుతున్నాయని, దీనివల్ల ప్రజలు ఇబ్బందులుపడుతున్నారని ఆయన గుర్తుచేశారు.

మజ్లిస్ నాయకులు ప్రజల వెంటే ఉండాలి..

గోల్కొండ: మజ్లిస్ నాయకులు ప్రజల వెంటే ఉండాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ అన్నారు. గురువారం ఆయన మేరాజ్ కాలనీలోని మజ్లిస్ కార్యాలయంలో గోల్కొండ, నానల్‌నగర్, టోలిచౌకి డివిజన్ల మజ్లిస్ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్క మజ్లిస్ నాయకుడు ముందుండాలని, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తెస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నాడు.

గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో 'టిఫా' సేవలు



టిఫా యంత్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

గోల్కొండ: గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో మరిన్ని అత్యాధునిక వైద్య పరికరాలు అందుబాటులోకి రానున్నాయని గోల్కొండ ఏరియా ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మజహర్ ఉల్లా అన్నారు. గురువారం ఆయన గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో టిఫా యంత్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్వాన్ నియోజకవర్గంలో ఉన్న ఏకైక గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో గర్భిణులకు మరిన్ని మెరుగైన వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. ఈ టిఫా యంత్రం ద్వారా 18 నుంచి 20 వారాల లోపు గర్భిణులకు పరీక్షలు నిర్వహించాలని, దీనివల్ల గర్భస్థ శిశువు ఆరోగ్య వివరాలు ప్రారంభం దశలోనే వైద్యులు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఎముకలు, గుండె, కాలేయం ఇతర ప్రధాన అంగాల ఎదుగుదల, సమస్యలు తెలుసుకుని దానిని పరిష్కరించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ పరీక్షలు ప్రైవేటు ఆస్పత్రుల్లో సుమారు రూ.4 వేలు అవుతాయన్నారు. రేడియాలజిస్టుల అందుబాటును చూసుకుని గర్భిణులకు ఈ పరీక్షలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి మెడికల్ ఆర్ఎంఓ డాక్టర్ రవూఫ్, ఏఓ శ్రీనివాసరావు, డాక్టర్ సౌజన్య, శ్రీలక్ష్మి తదితరులున్నారు.

'ఉపాధ్యాయుల సమస్యలపై గళం విప్పుతా'

గన్‌ఫౌండ్రీ: ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు ఎమ్మెల్సీగా తనకు ఒక అవకాశం ఇవ్వాలని బహుజన సంఘాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ ఎస్.విజయ్‌కుమార్ కోరారు. ఈ మేరకు గురువారం గన్‌ఫౌండ్రీ, విజయనగర్‌కాలనీలలోని పలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 317 జీఓతో ఎంతో అన్యాయం జరిగిందని, భాషా పండితుల సమస్యలపై గళం విప్పుతానని తెలిపారు. ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా సమస్యలపై పోరాడే వ్యక్తిని ఎన్నుకోవాలని ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయా పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి విజయకుమార్

అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రీ

యాకుత్‌పురా: అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని యాకుత్‌పురా ఎమ్మెల్యే సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రీ అధికారులను ఆదేశించారు. నియోజకవర్గం పరిధిలోని తలాబ్‌చంచలం డివిజన్‌లో నషేమాన్‌నగర్, భవానీనగర్, చాచా గ్యారేజ్ తదితర ప్రాంతాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఆయన కార్పొరేటర్ సమీనా బేగంతో కలసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ పార్టీ అధినేత ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. కొన్ని రోజులుగా నెమ్మది సాగుతున్న నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించామన్నారు. మజ్లిస్ పార్టీ ఆమన్‌నగర్-బి అధ్యక్షుడు మహ్మద్ మొహినుద్దీన్, నాయకులు మహ్మద్ అలీఖాన్, జాఫర్, జీహెచ్ఎంసీ, జలమండలి విభాగాల అధికారులు పాల్గొన్నారు.

'అధికారుల చర్యలు సిగ్గుచేటు'

గౌలిపురా: యువమోర్చా పోరాటం ఫలితంగా 7 మార్కులతో అర్హత సాధించిన పోలీసు అభ్యర్థుల్లో గర్భిణులను ఫిజికల్ ఫిట్‌నెస్ పరీక్షల్లో పాల్గొనాలని అధికారులు అనడం సిగ్గుచేటని బీజేవైఎం భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు శివచంద్రగిరి అన్నారు. నియమాలు పొరపాట్లు, ప్రశ్న పత్రాల్లో తప్పులు, ఏర్పాట్లల్లో డొల్లతనం, పోటీల్లో పాల్గొనే అభ్యర్థులకు కనీస అవసర ఏర్పాట్లు చేయడంలో పూర్తిగా విఫలమైన బోర్డు తప్పిదాలను అన్నింటినీ కప్పిపుచ్చుకుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి సెలెక్ట్ అయిన అభ్యర్థుల్లో గర్భిణులకు మెయిన్స్ రాసే అవకాశం కల్పించాలన్నారు. సెలెక్ట్ అయిన అభ్యర్థులకు తరువాత ఫిజికల్ పరీక్షలు నిర్వహించాలని బీజేవైఎం డిమాండ్ చేస్తుందన్నారు. లేని పక్షంలో యువ మోర్చా ఆధ్వర్యంలో అభ్యర్థులతో కలసి డీజీపీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

బాపురెడ్డి గొప్ప పరిపాలనాదక్షుడు



బాపురెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వక్తలు

నాంపల్లి: డాక్టర్ జె.బాపురెడ్డి గొప్ప పరిపాలనాదక్షుడని పలువురు వక్తలు కొనియాడారు. గురువారం రాత్రి నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నందమూరి తారక రామారావు కళా మందిరంలో ప్రముఖ కవి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర్ జె.బాపురెడ్డి సంస్మరణ సభ జరిగింది. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్, తూర్పు కనుమల పరిరక్షణ సమితి, జంట నగరాల సాహితీ సాంస్కృతిక సంస్థల సంయుక్త నిర్వహణలో జరిగిన సభకు ప్రముఖ సంగీత విద్వాంసులు డాక్టర్ ఎం.చిత్తరంజన్, విశ్రాంత ఐఏఎస్ అధికారి దినకర్ బాబు, ప్రవాస భారతీయులు డాక్టర్ హరి కిషన్ ఇప్పనపల్లి, పర్యావరణ శాస్త్రవేత్త ప్రొఫెసర్ పురుషోత్తమ్‌రెడ్డి, లీలారెడ్డి, సీనియర్ జర్నలిస్టు దిలీప్‌రెడ్డి, డాక్టర్ ఉపేందర్‌రెడ్డి, డాక్టర్ ఎస్.కొమురయ్య, డాక్టర్ నండూరి విద్యారణ్య స్వామి, కుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ జె.బాపురెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన వక్తలు ప్రసంగించారు. ఆయనతో తమకు ఉన్న అనుబంధాన్ని స్మరించుకుంటూ డాక్టర్ జె.బాపురెడ్డి ఒక అధికారిగా, ఒక సాహితీవేత్తగా సమాజానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని వి.విజయ్‌కుమార్, కె.చక్రపాణి సమన్వయం చేశారు.

ప్రజా సేవకే జీవితం అంకితం



పురుషోత్తమ్‌రావుకు బొకేను అందజేస్తున్న ఆశీష్‌కుమార్ యాదవ్ తదితరులు

అబిడ్స్: ప్రజా సేవకే జీవితం అంకితమని గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు ఆల పురుషోత్తమ్‌రావు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలను గోషామహల్ నియోజకవర్గం నలుమూలలా ప్రజలకు అందించేందుకు కృషి చేస్తున్నానన్నారు. గురువారం ఆయన జన్మదిన వేడుకలు ఆగాపురాలోని పార్టీ కార్యాలయం వద్ద భారీ ఎత్తున చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పురుషోత్తమ్‌రావు మాట్లాడుతూ.. ప్రజా సేవ చేయడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండి నిరంతరం సమాజ సేవ చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రేమ్‌సింగ్ రాథోడ్, బీఆర్ఎస్ నాయులు ఆశీష్‌కుమార్ యాదవ్, గడ్డం శ్రీనివాస్‌యాదవ్, ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్, ప్రియాగుప్తా, రాంచందర్ రాజు, సంతోష్‌గుప్తా, ధన్‌రాజ్, సతీష్‌గౌడ్, సురేష్ ముదిరాజ్, ప్రేమ్‌కుమార్ దూత్ పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు సక్రమంగా అందేలా కృషి చేస్తా

దూద్‌బౌలి: పౌర సరఫరాల శాఖలో ప్రజలకు నిత్యావసర సరుకులు సక్రమంగా అందేలా కృషి చేస్తానని పురానాపూల్ డివిజన్ మజ్లిస్ పార్టీ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్ అన్నారు. గురువారం ఆయన పౌర సరఫరాల శాఖ విజిలెన్స్ కమిటీ సభ్యుడిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముంతాజ్ అహ్మద్ ఖాన్ కార్యాలయానికి వెళ్లి ఆయనను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయనను సన్మానించారు. అనంతరం రాజ్‌మోహన్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్యే ముంతాజ్ అహ్మద్ ఖాన్ ఆదేశాల మేరకు అనునిత్యం ప్రజలతో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానన్నారు. ఖాలేద్ బిన్ జావీద్, జావీద్ అలీ, హుస్సేన్ ఖాన్, మాజిద్ తదితరులు ఉన్నారు.



కార్పొరేటర్ రాజ్‌మోహన్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే ముంతాజ్ అహ్మద్ ఖాన్

ముగిసిన ఆలయ బ్రహ్మోత్సవాలు

చాంద్రాయణగుట్ట: ఐదు రోజులుగా కొనసాగిన చాంద్రాయణగుట్ట చెన్నకేశవ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు గురువారంతో ముగిశాయి. ఉదయం చక్రతీర్థం, శ్రీపుష్ప యాగం, ధ్వజ అవరోహణ, సప్తావరణం తదితర పూజా కార్యక్రమాలు ఆలయ ప్రధానార్చకులు కంజర్ల ప్రతాపాచార్యుల పర్యవేక్షణలో కొనసాగాయి. ఆలయ ఈఓ శివ రుద్రప్ప, కమిటీ ప్రతినిధులు జుర్కీ సంతోషిరాణి, పి. శ్రీనివాస్‌గౌడ్ ఉమారాణి, డి.రవి, పి.చంద్రశేఖర్, మీనాక్షి, అర్చనలతో పాటు నాయకులు జుర్కీ రాజేందర్ తదితరులు ఈ పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.





ఆటో అక్రమ అమ్మకాలపై చర్యలు తీసుకోవాలి



ధర్నా చేస్తున్న డ్రైవర్స్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు

గన్‌ఫౌండ్రీ: ఆర్‌టీఏ అధికారులు స్క్రాబ్ డీలర్లతో కుమ్మకై నిరుపయోగంగా ఉన్న ఆటో రిక్షాలను అక్రమంగా విక్రయిస్తున్నారని సిటీ ఆటో మోటార్స్ క్యాబ్ డ్రైవర్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు మహ్మద్ మక్కే ఆరోపించారు. గురువారం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో వంద కోట్ల కుంభకోణానికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2008 నుంచి 2022 వరకు 80 వేల ఆటోలు స్క్రాబ్‌గా ఉన్నాయని ఆర్‌టీఏ రికార్డులు చెబుతున్నట్లు గుర్తుచేశారు. అయితే ఆ ఆటోలను కొంతమంది అధికారులు అతి తక్కువ ధరలకే అక్రమంగా విక్రయించారని ఆరోపించారు. అక్రమాలకు పాల్పడిన అధికారులు, స్క్రాబ్ డీలర్లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రవాణాశాఖ ఉన్నతాధికారులకు సాక్ష్యాలతో సహా సమర్పించినప్పటికీ నేటి వరకూ ఆయా అధికారులపై చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని, లేని యెడలా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు.

ఉత్సాహంగా వార్షికోత్సవం



బహదూర్‌పురా: రెసిడెన్సి గర్ల్స్ హైస్కూల్ 25 వసంతాల వార్షికోత్సవాన్ని ఫలక్‌నుమాలోని పాఠశాల ఆవరణలో గురువారం ఘనంగా నిర్వహించారు.విద్యార్థినులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో విశేషంగా ఆకట్టుకున్నారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.స్వామి, సెయింట్ మార్క్స్ బాయ్స్‌టౌన్ హైస్కూల్ ప్రిన్సిపాల్ శౌరెడ్డి, బి.వి.మిశ్రా మాట్లాడుతూ.. పాఠశాలలో ఉన్నత విద్యనందిస్తూ ఎందరినో తీర్చిదిద్దుతూ విద్యనందించిన వ్యక్తులకు ఎల్లప్పుడు గుర్తింపు ఉంటుందని.. మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ విజయాలను సాధించాలన్నారు. తీగలకుంట కార్పొరేటర్ అన్సార్‌తో పాటు టీచర్లు, వందలాది మంది విద్యార్థినులు, ఫర్వేజ్, సుల్తాన్ ఉల్-ఉలూం ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ జాఫర్ జావేద్ తదితరులు పాల్గొన్నారు.

'కేసీఆర్‌తోనే దేశాభివృద్ధి'



సంబరాల్లో బీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్‌యాదవ్

అబిడ్స్: సీఎం కేసీఆర్‌తోనే దేశం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర బీఆర్ఎస్ నాయకుడు, గడ్డం గంగాధర్ ఫౌండేషన్ చైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ఆలియా హైస్కూల్‌లో కేసీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని గురువారం విద్యార్థులకు కేకులు, మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్‌1 స్థానంలో చేరిందన్నారు. పలు రాష్ట్రాలు తెలంగాణ పథకాలను ఆదర్శంగా తీసుకుంటున్నాయన్నారు. యాదగిరి, వినోద్‌కుమార్, ఈశ్వర్, శేఖర్, రాజు, మల్లేష్, శ్రీనివాస్‌చారి, రవీందర్‌చారి పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు డయల్ యువర్ 'డిప్యూటీ ఆర్ఎంఓ'

చాంద్రాయణగుట్ట: టీఎస్ ఆర్టీసీ చార్మినార్ డిప్యూటీ ఆర్ఎంఓ పరిధిలోని డిపోలలో ఈనెల 17న సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు డయల్ యువర్ డిప్యూటీ ఆర్ఎంఓ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డిప్యూటీ ఆర్ఎంఓ విజయ భాను ఓ ప్రకటనలో తెలిపారు. డిప్యూటీ ఆర్ఎంఓ (99592 26129), బర్కత్‌పురా డీఎం (9000406069), ఫారూక్‌నగర్ డీఎం (73373 46169), ఫలక్‌నుమా డీఎం (99592 26131), కాచిగూడ డీఎం (99592 26130), ముషీరాబాద్ డీఎం(99592 26418), మెహదీపట్నం (99592 26133), రాజేంద్రనగర్ డీఎం (99592 26135)లలో ఫోన్ చేసి ప్రయాణికుల సమస్యలు, సలహాలు, సూచనలు తెలియజేసి ఆర్టీసీ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

అభినందన



శంకర్‌యాదవ్‌ను సన్మానిస్తున్న డాక్టర్ లక్ష్మణ్

అఫ్జల్‌గంజ్: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ ఫ్లోర్ లీడర్‌గా ఎన్నికైన బేగం బజార్ కార్పొరేటర్ శంకర్‌యాదవ్‌కు అభినందనలు వెల్లువెత్తాయి. గురువారం ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ శంకర్‌యాదవ్‌ను సన్మానించి అభినందించారు.

వరదా సంగీతకు డాక్టరేట్



అబిడ్స్: ఎంఆర్ సెట్‌లో ఆచార్యురాలుగా పనిచేస్తున్న వరదా సంగీతకు రాజస్థాన్‌లోని జేజేటీ యూనివర్సిటీ వారు కంప్యూటర్ ఇంజినీరింగ్‌లో పీహెచ్‌డీ ప్రదానం చేశారు. డాక్టర్ పెద్ది ప్రసాద్, డాక్టర్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంగీత ఈ రీసెర్చ్ చేశారు. స్కిల్ బేస్డ్ ఎక్స్‌పర్ట్ సెర్చింగ్ అండ్ రెకమండేషన్ విత్ టాప్ కేర్వీ ప్రాసెసింగ్ ఓవర్ అన్‌స్ట్రక్చర్ డేటా అనే అంశంపై పరిశోధన చేశారు. ఆమె పనిచేస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసరావు, ఆచార్యులు డాక్టర్ కేవీ.రజని, సీఎస్.ఎన్.దుర్గ, డాక్టర్ గిరిధర్ ఆమెకు అభినందనలు తెలిపారు.

ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు అధిక ప్రాధాన్యం



పూర్ణచందర్

అబిడ్స్: ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు అధిక ప్రాధాన్యమిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక కృషి చేస్తానని అబిడ్స్ డివిజన్ ఏసీపీ కె.పూర్ణచందర్ పేర్కొన్నారు. కొంత కాలంగా అబిడ్స్ డివిజన్ ఏసీపీగా పనిచేసిన వెంకటిరెడ్డి మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీగా బదిలీ కావడంతో పూర్ణచందర్‌ను నూతన ఏసీపీగా ప్రభుత్వం నియమించింది. ఇటీవల పదవీ బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ఏసీపీ పూర్ణచందర్ మాట్లాడుతూ.. స్థానిక ప్రజల సహకారంతో శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తానన్నారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేయాలన్నారు.

పోగొట్టుకున్న బ్యాగ్ అందజేత

సంతోష్‌నగర్: బాధితురాలు పోగొట్టుకున్న బ్యాగ్‌ను సంతోష్‌నగర్ పోలీసులు గురువారం బాధితురాలికి అందజేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. వెంకటేశ్వరకాలనీకి చెందిన రాంబాబు, భార్య జయంతితో కలసి గురువారం ఐ.ఎస్.సదన్‌లోని కల్వకుర్తి బస్‌స్టాప్‌కు ప్యాసింజర్ ఆటోలో వచ్చారు. అనంతరం ఆటోలో జయంతి తన బ్యాగ్‌ను మరిచిపోయింది. దీంతో స్థానికంగా ఆటోను వాకబు చేయగా ఫలితం లేకపోవడంతో సంతోష్‌నగర్ పోలీసులను ఆశ్రయించింది. తన బ్యాగ్‌లో 24 గ్రాముల బంగారం, ఇతర వస్తువులు ఉన్నాయని ఫిర్యాదు చేసింది. సంతోష్‌నగర్ పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించే ఆటో డ్రైవర్‌ను గుర్తించారు. అనంతరం ఆటో డ్రైవర్‌ను విచారించగా తనకేమి తెలియదనడంతో ఆటోలో వెతకగా సీటు వెనుక భాగంలో బ్యాగ్‌లో లభించింది. దీంతో పోలీసులు ఆ బ్యాగ్‌ను బాధిత మహిళకు అందజేశారు.


ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



డబీర్‌పురా: కట్టెలగూడలోని మాస్టర్స్ గ్రూపు ఆఫ్ స్కూల్స్ వార్షికోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శిస్తూ ఆకట్టుకున్నారు. ముఖ్యఅతిథులుగా చార్మినార్ డిప్యూటీ ఈఓ ఐ.నెహ్రూ బాబు, తెలంగాణ స్పోర్ట్స్ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ రూపేశ్ కుమార్‌లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఇమ్మడి శ్రీనివాస్ రావు, ప్రిన్సిపాల్ ఇమ్మడి మాధవి, హెడ్ మాస్టర్స్ హేమలత, కోఆర్డినేటర్ ఆయేషా పర్వీన్, ఇన్‌చార్జి శ్రీదేవి, సుక్య, సునీత తదితరులు పాల్గొన్నారు.

మహా శివరాత్రికి సర్వం సిద్ధం

- ముస్తాబవుతున్న శివాలయాలు
- అన్ని ఏర్పాట్లు చేస్తున్న ఆలయ నిర్వాహకులు



ఉత్సవాలకు ముస్తాబైన మహంకాళేశ్వర ఆలయం



ఆలయంలో కొలువుదీరిన శివలింగం



చార్మినార్‌లోని మహదేవ్ మందిరం

చార్మినార్: 18వ తేదీన నిర్వహించే మహా శివరాత్రి వేడుకలకు శివాలయాలు ముస్తాబవుతున్నాయి. ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. పాతబస్తీలోని భక్తులు శివరాత్రి వేడుకలను అత్యంత నిష్ఠతో నిర్వహించనున్నందున నిర్వాహకులు రెండు రోజుల ముందుగానే శివాలయాలను ముస్తాబు చేశారు. గత రెండేళ్లుగా కరోనా వైరస్ వ్యాప్తితో ఇబ్బందులకు గురైన భక్తులు ఈసారి భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహించడానికి సిద్ధమయ్యారు.

మీరాలంమండి మహంకాళేశ్వర ఆలయంలో..

మీరాలంమండి మహంకాళేశ్వర ఆలయంలో మహా శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 18న ఉదయం 4 గంటల నుంచి గణపతి పూజతో శివరాత్రి పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయని ఆలయ కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య తెలిపారు. పుణ్యవచనం, రుద్ర మండలం అవహనం, రుద్రహోమం, విశేష అలంకరణ, మంగళహారతి, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలుంటాయన్నారు. సాయంత్రం 6 గంటలకు బిల్వార్చన, 7 గంటలకు శివపార్వతి కల్యాణోత్సవం, 9 గంటలకు 108 కలశాలతో అష్టోత్తర మహా రుద్రాభిషేకం కార్యక్రమాలతో పాటు అర్ధరాత్రి 12 గంటలకు లింగోద్భవ అభిషేకం, అన్న అభిషేకం, రాత్రి 12.30 గంటలకు మహా హారతి, మంత్ర పుష్పం, ఆశీర్వచనం, తీర్థ ప్రసాదం తదితర పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు.

ముస్తాబైన మహాదేవ్ మందిరం..

చార్మినార్ సమీపంలోని శ్రీ మహాదేవ్ మందిరంలో మహా శివరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహించడానికి మందిరం నిర్వాహకులు ఇప్పటికే అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. ఈసారి నిర్వహించే ఉత్సవాల్లో పలు సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఉత్సవాల నిర్వాహకులు అజయ్‌కుమార్ అగర్వాల్ తెలిపారు. 1857 నాటి ఈ మందిరాన్ని ఇటీవల సరాఫా అండ్ జువెల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధుల సహకారంతో పునఃనిర్మించారు. భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాల నడుమ విశాలంగా ఈ శివ మందిరాన్ని పునఃనిర్మించారు. మందిరంలో గుజరాత్ నుంచి తెప్పించిన స్ఫటిక శివలింగాన్ని ప్రతిష్ఠించారు.

శివ నాగలింగేశ్వర ఆలయం ..



ముస్తాబైన శివ నాగలింగేశ్వర ఆలయం

గౌలిపురా: మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గౌలిపురా డివిజన్ వివేకనందనగర్‌లోని శివ నాగలింగేశ్వర ఆలయాన్ని ముస్తాబు చేశారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నామని నిర్వాహకులు తెలిపారు. మహా శివరాత్రి సందర్భంగా ఆలయంలో అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ముందస్తుగా తగిన చర్యలు తీసుకున్నామని ఆలయ కమిటీ చైర్మన్, టీటీడీ బోర్డు మెంబర్ (ఎల్ఏసీ) మోహన్‌కుమార్ తెలిపారు.

శివరాత్రికి శంకర్‌జీ, హనుమాన్‌జీ ఆలయం ముస్తాబు..



ముస్తాబైన శంకర్‌జీ హనుమాన్‌జీ ఆలయం

జియాగూడ: కాగజ్‌గూడ శంకర్‌జీ, హనుమాన్‌జీ ఆలయం మహా శివరాత్రి వేడుకలకు ముస్తాబయ్యింది. నేటి నుంచి శంకర్‌జీ హనుమాన్‌జీ ఆలయంలో వేడుకలు ప్రారంభమవుతున్నాయి. మూడు రోజుల పాటు వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. 15 రోజుల నుంచి ఆలయానికి రంగులు, పెయింటింగ్‌లతో ముస్తాబు చేశారు. ఆలయం చుట్టూరా విద్యుత్ దీపాల అలంకరణ, బారికేడ్లు, ప్రత్యేక పుష్పాలంకరణ ఏర్పాట్లు చేశారు.

శ్రీ శివ మహా జాగరణ..

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జాగరణ సేవా సమితి ఆధ్వర్యంలో ఆలయంలో అభిషేకాలు, రుద్రాభిషేకాలు, ప్రత్యేక అలంకరణ, అఖండ హారతి, బ్రహ్మరాంబ మల్లికార్జు కల్యాణం, శ్రీ శివ మహా జాగరణ, అర్ధరాత్రి 12 గంటలకు లింగోద్భవ అభిషేకం తదితర కార్యక్రమాలు ఉంటాయి. అలాగే జాగరణ కార్యక్రమంలో మహాశక్తి యువ మండల్ భాగ్యనగర్ ఆధ్వర్యంలో ఠాకూర్ రవిసింగ్, మనోజ్‌కుమార్ శర్మ, రాజన్‌కుమార్ ద్వారా జాగరణ భజనలు, మౌంటీ నటరాజన్ గ్రూప్ వారిచే వివిధ దేవతల వేషాధారణ, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని జాగరణ సేవా సమితి అధ్యక్షుడు జి.నరేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి మోహన్‌గౌడ్, కన్వీనర్ రాజ్‌కుమార్ ముదిరాజ్ తెలిపారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్



లబ్ధిదారులకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

గోల్కొండ: ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ అన్నారు. గురువారం ఆయన టోలిచౌకిలోని తన కార్యాలయంలో పలువురు లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దీర్ఘకాలికంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ప్రభుత్వం శస్త్ర చికిత్సల నిమిత్తం ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. అంతేకాకుండా పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు షాదీముబారక్, కల్యాణలక్ష్మి పథకాలను అమలుచేస్తుందన్నారు.

జోనల్ కమిషనర్‌తో ఎమ్మెల్యే భేటీ..

కార్వాన్ నియోజకవర్గంలో నిధులు మంజూరై కూడా మధ్యలో ఆగిన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించి వాటిని సకాలంలో పూర్తి చేయాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ అన్నారు. గురువారం ఆయన బల్దియా సెంట్రల్ జోన్ జోనల్ కమిషనర్ రవికిరణ్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన కార్వాన్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై చర్చించారు. నాలా విస్తరణ పనులు, రోడ్ల పనులు నెమ్మదిగా సాగుతున్నాయని, దీనివల్ల ప్రజలు ఇబ్బందులుపడుతున్నారని ఆయన గుర్తుచేశారు.

మజ్లిస్ నాయకులు ప్రజల వెంటే ఉండాలి..

గోల్కొండ: మజ్లిస్ నాయకులు ప్రజల వెంటే ఉండాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ అన్నారు. గురువారం ఆయన మేరాజ్ కాలనీలోని మజ్లిస్ కార్యాలయంలో గోల్కొండ, నానల్‌నగర్, టోలిచౌకి డివిజన్ల మజ్లిస్ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్క మజ్లిస్ నాయకుడు ముందుండాలని, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తెస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నాడు.

గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో 'టిఫా' సేవలు



టిఫా యంత్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

గోల్కొండ: గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో మరిన్ని అత్యాధునిక వైద్య పరికరాలు అందుబాటులోకి రానున్నాయని గోల్కొండ ఏరియా ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మజహర్ ఉల్లా అన్నారు. గురువారం ఆయన గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో టిఫా యంత్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్వాన్ నియోజకవర్గంలో ఉన్న ఏకైక గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో గర్భిణులకు మరిన్ని మెరుగైన వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. ఈ టిఫా యంత్రం ద్వారా 18 నుంచి 20 వారాల లోపు గర్భిణులకు పరీక్షలు నిర్వహించాలని, దీనివల్ల గర్భస్థ శిశువు ఆరోగ్య వివరాలు ప్రారంభం దశలోనే వైద్యులు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఎముకలు, గుండె, కాలేయం ఇతర ప్రధాన అంగాల ఎదుగుదల, సమస్యలు తెలుసుకుని దానిని పరిష్కరించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ పరీక్షలు ప్రైవేటు ఆస్పత్రుల్లో సుమారు రూ.4 వేలు అవుతాయన్నారు. రేడియాలజిస్టుల అందుబాటును చూసుకుని గర్భిణులకు ఈ పరీక్షలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి మెడికల్ ఆర్ఎంఓ డాక్టర్ రవూఫ్, ఏఓ శ్రీనివాసరావు, డాక్టర్ సౌజన్య, శ్రీలక్ష్మి తదితరులున్నారు.

'ఉపాధ్యాయుల సమస్యలపై గళం విప్పుతా'

గన్‌ఫౌండ్రీ: ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు ఎమ్మెల్సీగా తనకు ఒక అవకాశం ఇవ్వాలని బహుజన సంఘాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ ఎస్.విజయ్‌కుమార్ కోరారు. ఈ మేరకు గురువారం గన్‌ఫౌండ్రీ, విజయనగర్‌కాలనీలలోని పలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 317 జీఓతో ఎంతో అన్యాయం జరిగిందని, భాషా పండితుల సమస్యలపై గళం విప్పుతానని తెలిపారు. ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా సమస్యలపై పోరాడే వ్యక్తిని ఎన్నుకోవాలని ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయా పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి విజయకుమార్

అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రీ

యాకుత్‌పురా: అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని యాకుత్‌పురా ఎమ్మెల్యే సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రీ అధికారులను ఆదేశించారు. నియోజకవర్గం పరిధిలోని తలాబ్‌చంచలం డివిజన్‌లో నషేమాన్‌నగర్, భవానీనగర్, చాచా గ్యారేజ్ తదితర ప్రాంతాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఆయన కార్పొరేటర్ సమీనా బేగంతో కలసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ పార్టీ అధినేత ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. కొన్ని రోజులుగా నెమ్మది సాగుతున్న నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించామన్నారు. మజ్లిస్ పార్టీ ఆమన్‌నగర్-బి అధ్యక్షుడు మహ్మద్ మొహినుద్దీన్, నాయకులు మహ్మద్ అలీఖాన్, జాఫర్, జీహెచ్ఎంసీ, జలమండలి విభాగాల అధికారులు పాల్గొన్నారు.

'అధికారుల చర్యలు సిగ్గుచేటు'

గౌలిపురా: యువమోర్చా పోరాటం ఫలితంగా 7 మార్కులతో అర్హత సాధించిన పోలీసు అభ్యర్థుల్లో గర్భిణులను ఫిజికల్ ఫిట్‌నెస్ పరీక్షల్లో పాల్గొనాలని అధికారులు అనడం సిగ్గుచేటని బీజేవైఎం భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు శివచంద్రగిరి అన్నారు. నియమాలు పొరపాట్లు, ప్రశ్న పత్రాల్లో తప్పులు, ఏర్పాట్లల్లో డొల్లతనం, పోటీల్లో పాల్గొనే అభ్యర్థులకు కనీస అవసర ఏర్పాట్లు చేయడంలో పూర్తిగా విఫలమైన బోర్డు తప్పిదాలను అన్నింటినీ కప్పిపుచ్చుకుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి సెలెక్ట్ అయిన అభ్యర్థుల్లో గర్భిణులకు మెయిన్స్ రాసే అవకాశం కల్పించాలన్నారు. సెలెక్ట్ అయిన అభ్యర్థులకు తరువాత ఫిజికల్ పరీక్షలు నిర్వహించాలని బీజేవైఎం డిమాండ్ చేస్తుందన్నారు. లేని పక్షంలో యువ మోర్చా ఆధ్వర్యంలో అభ్యర్థులతో కలసి డీజీపీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

బాపురెడ్డి గొప్ప పరిపాలనాదక్షుడు



బాపురెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వక్తలు

నాంపల్లి: డాక్టర్ జె.బాపురెడ్డి గొప్ప పరిపాలనాదక్షుడని పలువురు వక్తలు కొనియాడారు. గురువారం రాత్రి నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నందమూరి తారక రామారావు కళా మందిరంలో ప్రముఖ కవి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర్ జె.బాపురెడ్డి సంస్మరణ సభ జరిగింది. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్, తూర్పు కనుమల పరిరక్షణ సమితి, జంట నగరాల సాహితీ సాంస్కృతిక సంస్థల సంయుక్త నిర్వహణలో జరిగిన సభకు ప్రముఖ సంగీత విద్వాంసులు డాక్టర్ ఎం.చిత్తరంజన్, విశ్రాంత ఐఏఎస్ అధికారి దినకర్ బాబు, ప్రవాస భారతీయులు డాక్టర్ హరి కిషన్ ఇప్పనపల్లి, పర్యావరణ శాస్త్రవేత్త ప్రొఫెసర్ పురుషోత్తమ్‌రెడ్డి, లీలారెడ్డి, సీనియర్ జర్నలిస్టు దిలీప్‌రెడ్డి, డాక్టర్ ఉపేందర్‌రెడ్డి, డాక్టర్ ఎస్.కొమురయ్య, డాక్టర్ నండూరి విద్యారణ్య స్వామి, కుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ జె.బాపురెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన వక్తలు ప్రసంగించారు. ఆయనతో తమకు ఉన్న అనుబంధాన్ని స్మరించుకుంటూ డాక్టర్ జె.బాపురెడ్డి ఒక అధికారిగా, ఒక సాహితీవేత్తగా సమాజానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని వి.విజయ్‌కుమార్, కె.చక్రపాణి సమన్వయం చేశారు.

ప్రజా సేవకే జీవితం అంకితం




పురుషోత్తమ్‌రావుకు బొకేను అందజేస్తున్న ఆశీష్‌కుమార్ యాదవ్ తదితరులు

అబిడ్స్: ప్రజా సేవకే జీవితం అంకితమని గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు ఆల పురుషోత్తమ్‌రావు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలను గోషామహల్ నియోజకవర్గం నలుమూలలా ప్రజలకు అందించేందుకు కృషి చేస్తున్నానన్నారు. గురువారం ఆయన జన్మదిన వేడుకలు ఆగాపురాలోని పార్టీ కార్యాలయం వద్ద భారీ ఎత్తున చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పురుషోత్తమ్‌రావు మాట్లాడుతూ.. ప్రజా సేవ చేయడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండి నిరంతరం సమాజ సేవ చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రేమ్‌సింగ్ రాథోడ్, బీఆర్ఎస్ నాయులు ఆశీష్‌కుమార్ యాదవ్, గడ్డం శ్రీనివాస్‌యాదవ్, ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్, ప్రియాగుప్తా, రాంచందర్ రాజు, సంతోష్‌గుప్తా, ధన్‌రాజ్, సతీష్‌గౌడ్, సురేష్ ముదిరాజ్, ప్రేమ్‌కుమార్ దూత్ పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు సక్రమంగా అందేలా కృషి చేస్తా

దూద్‌బౌలి: పౌర సరఫరాల శాఖలో ప్రజలకు నిత్యావసర సరుకులు సక్రమంగా అందేలా కృషి చేస్తానని పురానాపూల్ డివిజన్ మజ్లిస్ పార్టీ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్ అన్నారు. గురువారం ఆయన పౌర సరఫరాల శాఖ విజిలెన్స్ కమిటీ సభ్యుడిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముంతాజ్ అహ్మద్ ఖాన్ కార్యాలయానికి వెళ్లి ఆయనను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయనను సన్మానించారు. అనంతరం రాజ్‌మోహన్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్యే ముంతాజ్ అహ్మద్ ఖాన్ ఆదేశాల మేరకు అనునిత్యం ప్రజలతో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానన్నారు. ఖాలేద్ బిన్ జావీద్, జావీద్ అలీ, హుస్సేన్ ఖాన్, మాజిద్ తదితరులు ఉన్నారు.



కార్పొరేటర్ రాజ్‌మోహన్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే ముంతాజ్ అహ్మద్ ఖాన్


ముగిసిన ఆలయ బ్రహ్మోత్సవాలు

చాంద్రాయణగుట్ట: ఐదు రోజులుగా కొనసాగిన చాంద్రాయణగుట్ట చెన్నకేశవ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు గురువారంతో ముగిశాయి. ఉదయం చక్రతీర్థం, శ్రీపుష్ప యాగం, ధ్వజ అవరోహణ, సప్తావరణం తదితర పూజా కార్యక్రమాలు ఆలయ ప్రధానార్చకులు కంజర్ల ప్రతాపాచార్యుల పర్యవేక్షణలో కొనసాగాయి. ఆలయ ఈఓ శివ రుద్రప్ప, కమిటీ ప్రతినిధులు జుర్కీ సంతోషిరాణి, పి. శ్రీనివాస్‌గౌడ్, ఉమారాణి, డి.రవి, పి.చంద్రశేఖర్, మీనాక్షి, అర్చనలతో పాటు నాయకులు జుర్కీ రాజేందర్ తదితరులు ఈ పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.





ఆటో అక్రమ అమ్మకాలపై చర్యలు తీసుకోవాలి



ధర్నా చేస్తున్న డ్రైవర్స్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు

గన్‌ఫౌండ్రీ: ఆర్టీఏ అధికారులు స్క్రాబ్ డీలర్లతో కుమ్మక్కై నిరుపయోగంగా ఉన్న ఆటో రిక్షాలను అక్రమంగా విక్రయిస్తున్నారని సిటీ ఆటో మోటార్స్ క్యాబ్ డ్రైవర్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు మహ్మద్ మక్కే ఆరోపించారు. గురువారం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో వంద కోట్ల కుంభకోణానికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2008 నుంచి 2022 వరకు 80 వేల ఆటోలు స్క్రాబ్‌గా ఉన్నాయని ఆర్టీఏ రికార్డులు చెబుతున్నట్లు గుర్తుచేశారు. అయితే ఆ ఆటోలను కొంతమంది అధికారులు అతి తక్కువ ధరలకే అక్రమంగా విక్రయించారని ఆరోపించారు. అక్రమాలకు పాల్పడిన అధికారులు, స్క్రాబ్ డీలర్లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రవాణాశాఖ ఉన్నతాధికారులకు సాక్ష్యాలతో సహా సమర్పించినప్పటికీ నేటి వరకూ ఆయా అధికారులపై చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని, లేని యెడలా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు.

ఉత్సాహంగా వార్షికోత్సవం



బహదూర్‌పురా: రెసిడెన్సి గర్ల్స్ హైస్కూల్ 25 వసంతాల వార్షికోత్సవాన్ని ఫలక్‌నుమాలోని పాఠశాల ఆవరణలో గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో విశేషంగా ఆకట్టుకున్నారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.స్వామి, సెయింట్ మార్క్స్ బాయ్స్‌టౌన్ హైస్కూల్ ప్రిన్సిపాల్ శౌరెడ్డి, బి.వి.మిశ్రా మాట్లాడుతూ.. పాఠశాలలో ఉన్నత విద్యనందిస్తూ ఎందరినో తీర్చిదిద్దుతూ విద్యనందించిన వ్యక్తులకు ఎల్లప్పుడు గుర్తింపు ఉంటుందని.. మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ విజయాలను సాధించాలన్నారు. తీగలకుంట కార్పొరేటర్ అన్సార్‌తో పాటు టీచర్లు, వందలాది మంది విద్యార్థినులు, ఫర్వేజ్, సుల్తాన్ ఉల్-ఉలూం ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ జాఫర్ జావేద్ తదితరులు పాల్గొన్నారు.

'కేసీఆర్‌తోనే దేశాభివృద్ధి'



సంబరాల్లో బీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్‌యాదవ్

అబిడ్స్: సీఎం కేసీఆర్‌తోనే దేశం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర బీఆర్ఎస్ నాయకుడు, గడ్డం గంగాధర్ ఫౌండేషన్ చైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ఆలియా హైస్కూల్‌లో కేసీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని గురువారం విద్యార్థులకు కేకులు, మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్:1 స్థానంలో చేరిందన్నారు. పలు రాష్ట్రాలు తెలంగాణ పథకాలను ఆదర్శంగా తీసుకుంటున్నాయన్నారు. యాదగిరి, వినోద్‌కుమార్, ఈశ్వర్, శేఖర్, రాజు, మల్లేష్, శ్రీనివాస్‌చారి, రవీందర్‌చారి పాల్గొన్నారు.